VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

RNI NO : APTEL/2016/69464

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 89

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

గురువారం 3 సెప్టెంబర్ 2026

## ఉత్తరాంధ్రలో చంద్రబాబు



**పాయకరావుపేట,కలంకౌంటర్ :** పాయకరావుపేట వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి స్వాగతం పలికిన జిల్లా నేతలు, అధికారులు. అనంతరం పోలవరం ఎడమ కాల్వ ద్వారా నీరు విడుదల చేసే శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు. నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శిలాఫలకం వద్ద ఫోటోలు దిగిన సీఎం.

## న్యూఢిల్లీ లో తెలంగాణ సీఎం





**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** ఆదిలాబాద్, మామూనూరు (వరంగల్) విమానాశ్రయాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు కి విజ్ఞప్తి చేశారు. మామూనురు విమానాశ్రయానికి అవసర మైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని తెలిపారు. ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో ముఖ్యమంత్రి సమావేశమ య్యారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మె-యింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఆదిలాబాద్‌లో రన్‌వే ఫైనలైజ్ చేయడానికి సంబంధించి రక్షణ, పౌర విమానయాన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , సురేశ్ షెట్కార్ , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల రావు , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటన

● నర్సరావుపేట జేఎన్ టీయూకే కాలేజీలో నూతన హాస్టల్ భవనాలు ప్రారంభం ● రూ.70 కోట్ల వ్యయంతో విద్యార్థినీ, విద్యార్థులకు వసతి గృహాలు నిర్మాణం







**నర్సరావుపేట,కలంకౌంటర్ :** పల్నాడు జిల్లాలో బుధవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పర్యటించారు. నర్సరావుపేట మండలం కాకాని గ్రామంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ(జీటీఖఖ) యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులకు గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో నూతనంగా నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముందుగా కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. అనంతరం రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అత్యాధునిక వసతులతో నిర్మించిన



నూతన వసతి గృహాలను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాస్టల్ మొత్తం కలియతిరిగి వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిమ్హా, జేఎన్ టీయూకే వైస్ ఛాన్సలర్ సీఎస్ఆర్కే ప్రసాద్, రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ, మంత్రి గొట్టిపాటి రవికుమార్, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ బీటీ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు బీజేపీ కీలక బాధ్యతలు



**విజయవాడ, కలంకౌంటర్ :** ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బీజేపీ అధిష్ఠానం కీలకమైన ప్రాధాన్యాన్ని అప్పగించింది. ప్రధానమంత్రి మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా ఆయనను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ, ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో విస్తృత ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రజాసేవ, దేశాభివృద్ధి సహా 'వికసిత్ భారత్--2047' సంకల్పాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా 'ఆశీర్వాద్ కా దియా', 'నమో సేవా గాథ', 'ఆంగన్ కా ఉత్సవ్', 'కహానీ బద్లావ్ కి', 'సేవా జ్యోతి యాత్ర' వంటి వినూత్న ప్రజా భాగస్వామ్య సేవలను ప్రజల ముందుకు తీసుకురానున్నారు. దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ దగ్గరుండి చూడనున్నారు. ఈ పర్యటనలో భాగంగా తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరగనున్న రాష్ట్రవ్యాప్త వర్క్ షాప్ కు మంత్రి సత్యకుమార్ హాజరవుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సేవా సంకల్ప్ అభియాన్‌ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, వ్యూహాలపై ఆయన అక్కడ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ, ప్రముఖుల బర్త్‌డే విషెస్

● పవన్ కల్యాణ్‌కు వెల్లువెత్తిన పుట్టినరోజు శుభాకాంక్షలు ● ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రత్యేక అభినందనలు ● ఏపీలో ఎన్డీయే సుపరిపాలన ఎజెండాకు పవన్ ఊతమిస్తున్నారని మోదీ ప్రశంస ● ప్రజాసేవలో ఆయన పాత్రను ప్రశంసించిన పలువురు కేంద్ర మంత్రులు



**విజయవాడ, కలంకౌంటర్ :** నేడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు ఆయనకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న పవన్‌కు ఎన్డీయే కూటమి అగ్రనేతల నుంచి లభించిన ప్రశంసలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "పవన్ కల్యాణ్ ప్రజల నుంచి విస్తృత గౌరవాన్ని పొందుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే సుపరిపాలన అజెండాకు వేగాన్ని అందించడంలో ఆయన ముందున్నారు. సమాజ సేవలో

2 లో

## డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

వైఎస్సార్ ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించిన వైయస్ జగన్.







**ఇడుపులపాయ,( వైఎస్సార్ జిల్లా),కలంకౌంటర్ :** దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ ఘాట్‌కు చేరుకున్న వైయస్ జగన్ తన తండ్రి సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని మహానేతను స్మరించుకున్నారు. సంక్షేమ ప్రదాతగా, అభివృద్ధి విధాతగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద నివాళులర్పించారు. దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి సతీమణి వైయస్ విజయమ్మ వైయస్ భారతితో పాటు ఇతర కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వైఎస్సార్ ఘాట్‌కు చేరుకుని పూలమాలలు, పుష్ప గుచ్ఛాలు ఉంచి మహానేతకు అంజలి ఘటించారు. ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, పేదలకు విద్య--వైద్యం అందుబాటులోకి తీసుకురావడం కోసం డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా నేతలు, అభిమానులు స్మరించుకున్నారు.

# చెత్త సేకరణకు ఈ-ఆటోల పరుగు ప్రారంభించిన మంత్రి భరత్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్







**కర్నూలు,కలంకౌంటర్ :** కర్నూలు నగరంలో చెత్త సేకరణకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ-ఆటోలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి బుధవారం ఉదయం కొండారెడ్డి బురుజు సమీపంలో ప్రారంభించారు. బురుజు సమీపంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి పచ్చ జెండాలు ఊపి, ఈ-ఆటోలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.పర్వీన్ బాను తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణే ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ చెత్త సేకరణ కోసం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ-ఆటోలను (ఎలక్ట్రిక్ ఆటోలు) పెద్ద ఎత్తున ప్రవేశపెట్టారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పర్యవేక్షణలో నగరాలు, పట్టణాలతోపాటు గ్రామ పంచాయతీలకు కూడా ఈ-ఆటోలను కేటాయించారు. ఇందులో భాగంగా, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌కు మొత్తం 91 ఎలక్ట్రిక్ చెత్త సేకరణ వాహనాలు మంజూరు చేశారు. తొలి విడతగా 30 వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి భరత్ మాట్లాడుతూ, గతంలో చెత్త సేకరణకు వినియోగించిన వాహనాలు సరైన నిర్వహణ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో వాటి స్థానంలో కొత్త ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్, డీజిల్ వాహనాలకు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు చెత్త సేకరణ, తరలింపు ప్రక్రియ మరింత వేగంగా, సులభంగా జరుగుతుందని చెప్పారు. కర్నూలు నగరంలో చెత్తను కేవలం సేకరించి, తరలించడమే కాకుండా, దాని నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా 15 మెగావాట్ల వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. కర్నూలు నగరపాలక సంస్థ అభివృద్ధికి ఇప్పటికే దాదాపు రూ.140 కోట్లు కేటాయించామని, పార్కులు, రోడ్లు, మురుగు కాలువలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి మరో రూ.100 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినట్లు టీజీ భరత్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ, కర్నూలు నగరంలో ఇప్పటికే డోర్ టు డోర్ చెత్త సేకరణ కొనసాగుతోందని, కొత్త వాహనాలతో ఈ వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతుందని చెప్పారు.

# డా. ఆర్. విజయదీపికకు పిహెచ్.డి ప్రదానం



**జంగారెడ్డిగూడెం,కలంకౌంటర్ :** స్థానిక ఛత్రపతి శివాజీ త్రిశత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకురాలు ఆర్. విజయదీపిక ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం నుండి జంతుశాస్త్రంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలోని వశిష్ఠ గోదావరి ఈస్ట్యూరిన్ పర్యావరణ వ్యవస్థలో లభ్యమయ్యే ప్రముఖ వాణిజ్య చేప జాతి "పండుగప్ప" పై ఆమె పరిశోధన చేశారు. ఈమె సాధించిన ఈ విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.ప్రసాద్ బాబు, తోటి అధ్యాపక బృందం డా. విజయదీపికను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెత్త రహిత గ్రామాలే లక్ష్యం



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** మండలంలోని గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టినట్లు, చెత్త రహిత గ్రామాల లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీఎస్ .వి శేషగిరిరావు తెలిపారు. మండలంలోని పెద్ద ఓగిరాల, గండిగుంట గ్రామాల్లో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను బుధవారం ఆయన పర్యవేక్షించారు. రోడ్డు పక్కన ఉన్న చెత్త, జంగిల్, పేడకుప్పలు వంటి వాటిని తొలగించి పరిశుభ్రమైన గ్రామాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ప్రతి గ్రామ స్వర్ణ సచివాలయ సిబ్బందితోపాటు, పారిశుధ్య కార్మికులు ఈ ప్రత్యేక డ్రైవ్ లో పాల్గొని గ్రామాలను శుభ్రపరుస్తున్నారని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.

# అనేక విద్యార్హతలు.. ఒకే విశ్వవిద్యాలయంతో సుదీర్ఘ అనుబంధం

### -డాక్టర్ రవికుమార్ బొప్పనకు ఘన సత్కారం




**గుంటూరు,కలంకౌంటర్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పర్యాటక, ఆతిథ్య నిర్వహణ విభాగంలో బుధవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు హాజరై తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి డాక్టర్ రవికుమార్ బొప్పనను విభాగాధిపతి ప్రొఫెసర్ పి. పూర్ణచంద్రరావు, సీనియర్ అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. డాక్టర్ రవికుమార్ బొప్పనకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంతో సుదీర్ఘమైన విద్యా అనుబంధం ఉంది. ఇదే విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆయన పలు ఉన్నత విద్యా కోర్సులను పూర్తి చేశారు. పర్యాటక, ప్రయాణ నిర్వహణలో ఎంబీఏ, జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్‌లో ఎంఏ, వ్యవసాయ ఆర్థిక శాస్త్రం, గ్రామీణాభివృద్ధిలో ఎంకామ్ తో పాటు అనుబంధ సిద్ధార్థ లా కళాశాల నుండి బీఎల్ అభ్యసించారు. సహకార నిర్వహణలో ఉన్నత డిప్లొమాను సైతం పొందారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయంలోని వాణిజ్య, వ్యాపార నిర్వహణ విభాగం నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. 'సామాజిక మాధ్యమాల నిర్వహణ వ్యూహాలు -- సంప్రదాయ మాధ్యమాలపై వాటి ప్రభావం -- ఒక విశ్లేషణ' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల్లో విద్యను అభ్యసించిన డాక్టర్ రవికుమార్ బొప్పనకు ఈ సంస్థతో ప్రత్యేక అనుబంధం ఉంది. విద్యార్థిగా తాను గడిపిన విశ్వవిద్యాలయ ప్రాంగణానికి పూర్వ విద్యార్థిగా తిరిగి రావడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ప్రొఫెసర్ పి. పూర్ణచంద్రరావు, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎస్.ఏ. రహిమాన్ సాహెబ్, అధ్యాపకులు డాక్టర్ జి. జ్యోతి, డాక్టర్ ఎన్. గీతా సోని, డాక్టర్ కె. రాజేష్, డాక్టర్ చ. రాజీవ్ తదితరులు డాక్టర్ రవికుమార్ బొప్పనను అభినందించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ అధ్యాపకులను, స్నేహితులను కలుసుకుని విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులతో నిరంతర అనుబంధాన్ని కొనసాగించడం ద్వారా విశ్వవిద్యాలయానికి, ప్రస్తుత విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అధ్యాపకులు పేర్కొన్నారు.

# కొండకి నియోజకవర్గం లో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**కొండేపి,కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలో 6 మండలాలలో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మండలాల అధ్యక్షులు నాయకులు జనసైనికులు వీర మహిళలు అంగరంగ వైభవంగా పండగలా నిర్వహించడం జరిగింది. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త శ్రీ కనపర్తి మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో నాగబాబు





**చిలకలూరిపేట,కలంకౌంటర్ :** స్థానిక ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ లో వన క్షేమంబిజన క్షేమం కార్యక్రమం లో పాల్గొన్న ఏపీ గ్రీన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు,ఎం ఎల్ ఎ పత్తిపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా జనసేన భారీ బైక్ ర్యాలీ







**తిరుపతి,కలంకౌంటర్ :** జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుపతిలో జనసేన ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆరణి మధన్ నాయకత్వంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీని ప్రారంభించారు. పూలే విగ్రహం నుంచి కచ్చపి ఆడిటోరియం వరకు సాగిన ర్యాలీలో జనసైనికులు, యు-వత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కచ్చపి ఆడిటోరియంలో జనసైనికుల మధ్య ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. జనసేన యువజన విభాగం ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని 2024 ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించారని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి జనసైనికుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ త్వరగా పూర్తి స్థాయిలో ఆరోగ్యంగా ప్రజల మధ్యకు రావాలని కోరుకున్నారు. జనసేన జాయినింగ్స్ కమిటీ సభ్యుడు మదన్ మాట్లాడుతూ యువతను రాజకీయాల్లోకి తీసుకురావడానికి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని, దేశానికి, రాష్ట్రానికి యువతే భవిష్యత్తు అని అన్నారు. జనసేన యువజన విభాగం ప్రారంభం కావడం సంతోషంగా ఉందని, యువత క్రమశిక్షణతో లక్ష్య సాధనకు కృషి చేయాలని, అదే పవన్ కళ్యాణ్ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్, గేట్ కాలేజ్ అధినేత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనసేన పార్టీకి అధిక సంఖ్యలో బలం యు-వతేనని, జంజీ తరానికి పవన్ కళ్యాణ్ గొప్ప స్ఫూర్తిని, యువత కోసమే మన అధినేత యువజన విభాగాన్ని సిద్ధం చేశారని, క్రమశిక్షణ గల జనసేన పార్టీలో ఉండటం మాకు ఎంతో గౌరవంగా ఉందన్నారు. పై కార్యక్రమంలో.. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

- బడేవారిపాలెంలో స్మశానవాటిక ప్రారంభం
- హాజరైన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్
- 21 లక్షలతో స్మశానం అభివృద్ధి పనులు పూర్తి






**కందుకూరు,కలంకౌంటర్ :** గ్రామాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తున్నట్లు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఎమ్మెల్యే స్వగ్రామం వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెంలో 21 లక్షలతో హిందూ స్మశాన వాటికను ఆధునికరించగా బుధవారం ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పీడి జోసెఫ్ కుమార్ పాల్గొన్నారు. స్మశానం అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులలో 15 లక్షలు ప్రభుత్వం నుంచి మంజూరు కాగా, ఎమ్మెల్యే గారు 6 లక్షల రూపాయలు సొంతగా సమకూర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో.... వివిధ సామాజిక వర్గాలకు చెందిన స్మశానాలను అభివృద్ధి చేయిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్మశానాల్లో జంగిల్ క్లియరెన్స్, మట్టితోలి చదును చేయడం, ప్రహరీ, షెడ్ల నిర్మాణాలు లాంటి వసతులు ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వం పంచాయతీల్లో నిధులను దారి మళ్లించడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ హిమవంశీ తదితరులు పెద్దసంఖ్యలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య, ఎంపీడీవో శంకరరావు, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సింహాద్రి, గ్రామ నాయకులు కొమ్మి కృష్ణ, సొసైటీ అధ్యక్షులు ఉన్నం రంగారావు, మాజీ అధ్యక్షులు ఉన్నం కోటయ్య, ఇంటూరి శంకరయ్య, పొడపాటి నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రధాని మోదీ, ప్రముఖుల బర్త్‌డే విషెస్

- పవన్ కళ్యాణ్‌కు వెల్లువెత్తిన పుట్టినరోజు శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

ఆయన సుదీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాను" అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా పవన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎన్డీయే దార్శనికతకు అనుగుణంగా పవన్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, పవన్‌ను 'పవర్ స్టార్'గా అభివర్ణించారు. "అభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన పవన్, ఇప్పుడు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా అద్భుతంగా పనిచేస్తున్నారు" అని చంద్రబాబు ప్రశంసించారు. వీరితో పాటు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బీజేపీ ఎంపీ రవికిషన్ తదితరులు కూడా పవన్‌కు పుట్టినరోజు సందేశాలు పంపారు. ప్రజాసేవకు, రాష్ట్ర అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తు చేసుకున్నారు. తెలుగు సినీ రంగంలో అగ్ర నటుడిగా పేరుగాంచిన పవన్, 2014లో జనసేన పార్టీని స్థాపించారు. ఇటీవలి ఎన్నికల్లో టీడీపీ, బీజేపీతో కలిసి కూటమిగా పోటీ చేసి ఘన విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా వంటి కీలక శాఖల బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

# ఎంపీని కలిసిన విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు



**తిరువూరు (ఎన్టీఆర్ జిల్లా),కలంకౌంటర్ :** విజయవాడ పార్లమెంటు సభ్యులు (ఎంపి) కేశినేని శివనాథ్ ( చిన్ని) తిరువూరు పట్టణ మండల పర్యటనలో భాగంగా లక్ష్మీపురం జాతీయ రహదారి పక్కన కందిమళ్ళ శేషగిరిరావు ఫాంహౌస్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ కలయిక లో భాగంగా కేశినేని శివనాథ్ (చిన్ని) ని తిరువూరు పట్టణ తెలుగుదేశం పార్టీ విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మెమెంట్ ను అందజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆర్ ఆర్ కె చారి, విశ్వనాధుని మాధవాచారి, బండారు శ్రీనివాసాచారి, ఎస్ ఎన్ బి చారి పాల్గొన్నారు

# మర్యాద పూర్వక కలయిక



**తిరుపతి,కలంకౌంటర్ :** ఎదుటి వారు కష్టంలో ఉన్నారని తెలిస్తే చేయూతనందించే నాయకుడు ,మాజీ తితిదే చైర్మన్, మాజీ యం పి కనుమూరి బాపిరాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన తితిదే యూనియన్ నాయకులు ఎల్ ఎన్ వి రవికుమార్.

# మర్యాద పూర్వక కలయిక




**ఒంగోలు,కలంకౌంటర్ :** నూతన బాధ్యతలు స్వీకరించిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఆర్.రమణ ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు







**శ్రీకాళహస్తి,కలంకౌంటర్ :** ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వందలాది బైకులతో జనసైనికులు, పార్టీ నాయకులు, వీర మహిళలు , అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో జనసేన జెండాలతో నినాదాలు చేస్తూ ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన "జనసేన యువజన విభాగం" కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. యువతకు దిశానిర్దేశం చేసే ఈ కార్యక్రమంపై నాయకులు, జనసైనికులు తమ హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ సిద్ధాంతాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

# ఘనంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

- డాక్టర్ కందుల ఆధ్వర్యంలో ....వృద్ధులు, మహిళలకు దుప్పట్లు,చీరలు పంపిణీ





**విశాఖపట్నం,కలంకౌంటర్ :** ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో 32వ వార్డు అల్లిపురం, కె.ఎన్.ఆర్ స్ట్రీట్, శివాలయం జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి ఈ వేడుకలను ప్రారంభించారు. అనంతరం వృద్ధులకు మహిళలకు దుప్పట్లు, చీరలు,స్వీట్ బాక్సును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కందుల నాగరాజు సతీమణి నళిని దేవి, యువ నాయకులు కందుల బద్రీనాథ్, కందుల కేదార్నాథ్, అలాగే కొట్నాల రమేష్, నాగేంద్ర, పైడిరాజు, నీలబాబు, ఆధిబాబు,శాలివాహన, అప్పారావు, కె.కృష్ణ,రాజబాబు, విజయ, జానకి,కోదండమ్మ, కుమారి,ఉమా,అనిత,సీత,అశోక్, మూర్తి, హేమ, సిహెచ్ అప్పారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అధిక వేగంతో ఆటోలు నడపవద్దు-- ఆర్టీవో టీవీ నాగలక్ష్మి



**కందుకూరు,కలంకౌంటర్ :** అధిక వేగంతో ఆటోలు నడపవద్దు అని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారిని టీవీ నాగలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె ఎం వి ఐ జే అనిల్ కుమార్ తో కలిసి ప్రభుత్వ వైద్యశాల నందు ఉన్న ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఓ టి వి నాగ లక్ష్మీ మాట్లాడుతూ ఆటోలను పరిమితి వేగంతో, ముఖ్యంగా మలుపులు, జనసంచారం ఎక్కువగా ఉండే రద్దీ ప్రాంతాలలో నిదానంగా నడపాలని , ట్రాఫిక్ సిగ్నల్స్ క్రాస్ చేయకూడదు. రోడ్డు నిబంధనలను, సూచికలను ఖచ్చితంగా పాటించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి లేదా మరేదైనా మత్తు పదార్థాలను ఉపయోగించి ఆటో నడపడం నేరం, ప్రాణాంతకమని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోలో నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులను లేదా సరుకులను పరిమితికి మించి ఎక్కించకూడదు. ఇది వాహనం అదుపు తప్పడానికి కారణమవుతుంది అదేవిధంగా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ మాట్లాడడం లేదా ఇయర్ఫోన్స్ వాడడం వల్ల ఏకాగ్రత దెబ్బతిని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి జే అనిల్ కుమార్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్సీ (ఆర్ సి ) పత్రాలు ఎల్లప్పుడూ ఆటోలో అందుబాటులో ఉంచుకోవాలి. 18 సంవత్సరాలు నిండిన సరైన లైసెన్స్ ఉన్నవారే ఆటో నడపాలి.ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు రోడ్డుకు సరిగ్గా పక్కన ఆటోను ఆపి వారికి భద్రత కల్పించాలి. పాదచారులకు ఎప్పుడూ ప్రాధాన్యం ఇవ్వాలని తెలియచేశారు.

# సెప్టెంబరు 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయండి.



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికారి కమిటీ చైర్మన్ కే.కే.వి బులికృష్ణ గ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి. దుర్గా కళ్యాణి , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్ అన్నపూర్ణ , బార్ ప్రెసిడెంట్ వి శ్రీధర్ నాయుడు వీరు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ సెప్టెంబరు 12వ తేదీన కందుకూరు కోర్టు నందు మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నదని జాతీయ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టవలసిందిగా బుధవారం జరిగిన న్యాయవాదుల సమావేశంలో తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రెవెన్యూ, బ్యాంక్, బిఎస్ఎన్ఎల్, మున్సిపల్ అధికారులు ఎక్కువ కేసులు పరిష్కారమయేందుకు చూడాలని తెలిపారు. కోర్టుల వరకు వెళ్ళని ప్రీ లిటిగేషన్ కేసులను కూడా పరిష్కరించు కోవలసినదిగా తెలియజేశారు. కోర్టులోని అన్ని రకముల సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు, గృహహింస కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, పరిష్కరించబడతాయని ఈ ప్రకటనలో తెలియజేశారు. ఈ అవకాశమును కక్షిదారులు అందరూ సద్వినియోగం చేసుకొని కేసులు త్వరితగతిన పరిష్కరించుకోవాలని వారు సూచించారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు





**కందుకూరు,కలంకౌంటర్ :** జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ కార్యక్రమం కందుకూరు పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో రాష్ట్రానికి మరిన్ని సేవలు అందించాలని బజరంగ్ సర్కిల్ నందు దక్షిణముఖ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి రూ 1,01,116/- విరాళం





**అద్దంకి,కలంకౌంటర్ :** అద్దంకి నియోజకవర్గం సింగరకొండ లో వెలసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా పిసి పల్లి మండలం మారెళ్ళ గ్రామానికి చెందిన నల్లూరి తిరుపత నాయుడు కుమారుడు నల్లూరి శ్రీనివాసరావు, అతని మిత్రుడు వేదాల రవికుమార్ రూ 1,01,116/-లు విరాళాన్ని ఆలయ పాలక మండల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చుండూరి మురళి సుధాకర్ మాట్లాడుతూ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి విరాళాన్ని అందజేసిన వారికి వారి కుటుంబ సభ్యులకి స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆయన ఆకాంక్షించారు. అనంతరం దాతలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాన్ని, తీర్థప్రసాదాలు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండల సభ్యులు నూతి ప్రసాద్, గోపి, ఆకుల కోటేశ్వరరావు, గొర్రెపాటి పద్మజ, వాసవిసత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, ముండ్లమూరి రమేష్, ముండ్లమూరి సురేష్, చెరుకూరి శ్రావణ్, తమ్మన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి నుంచి ఉపాధి కల్పన దిశగా మహిళలు





**ఉయ్యూరు,కలంకౌంటర్ :** స్వయం ఉపాధి నుంచి ప్రారంభించి నేడు ఉపాధి కల్పన దిశగా మహిళలు ఎదిగారని కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ అన్నారు.వివిధ ప్రభుత్వ పథకాల కింద ఏర్పాటు చేసిన మహిళా పారిశ్రామికవేత్తల యూనిట్లను స్థానికంగా బుధవారం ఆయన పరిశీలించారు. పిఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఇ, డ్వాక్రా పథకాల ద్వారా పారిశ్రామిక రంగంలో కొత్త అవకాశాలు కలుగుతాయని అన్నారు.వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం, రుణ సదుపాయాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని యువత, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడంతో పాటు స్థానికంగా మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని బాలాజీ అన్నారు.వివిధ ప్రభుత్వ పథకాల కింద ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్న పారిశ్రామిక, స్వయం ఉపాధి యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు. వుయ్యూరు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన టీఎంఈజీపి పథకం కింద సిరామిక్ డెంటల్ టీత్ తయారీ యూనిట్, అలాగే తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు గ్రామంలోని పి ఎం ఎఫ్ ఎం ఈ, డ్వాక్రా పథకాల ఆర్థిక సహకారంతో అభివృద్ధి చెందిన ఆహార మందిర్ -- మిల్లెట్ హౌస్ ఒ హోమ్ ఫుడ్స్ యూనిట్ నిర్వహణ, ఉత్పత్తి ప్రక్రియ, మార్కెటింగ్, ఉపాధి కల్పన తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.వుయ్యూరు ప్రాంతంలో ఏర్పాటు చేసిన సిరామిక్ డెంటల్ టీత్ తయారీ యూనిట్ను కలెక్టర్ పరిశీలించారు. యూనిట్లో వినియోగిస్తున్న ఆధునిక యంత్రాలు, మౌల్డ్స్, ముడి పదార్థాలతో జరుగుతున్న ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. బీడీఎస్ విద్యను పూర్తి చేసిన యువ పారిశ్రామికవేత్త తయారీ రంగంలో స్వయం ఉపాధి సాధించాలనే లక్ష్యంతో సిరామిక్ డెంటల్ టీత్ తయారీ యూనిట్ను రూ.40 లక్షల అంచనా వ్యయంతో ఈ యూనిట్ను ఏర్పాటు చేశామని,2026లో ప్రారంభమైన ఈ యూనిట్ ద్వారా నిర్వాహకురాలు స్వయం ఉపాధి పొందడమే కాకుండా 14 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తున్నామని నిర్వాహకులు కలెక్టర్ తెలిపారు. యూనిట్లో తయారవుతున్న ఉత్పత్తులకు కృష్ణా జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఆర్డర్లు వస్తుండటంతో, ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచి వ్యాపారాన్ని విస్తరించేందుకు అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.వివిధ రంగాల్లో ఏర్పాటు చేసిన ఈ యూనిట్లు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి, మహిళల ఆర్థిక సాధికారతకు, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వెంకటరావు, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరిహరనాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బుచ్చయ్య గుప్తా



**కందుకూరు,కలంకౌంటర్ :** జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకుడు మానేపల్లి బుచ్చయ్య గుప్తా ఒంగోలులో నిర్వహించిన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో బాలినేని ప్రణీత్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. కేకు కట్ చేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంతానవేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో సంతాన వేణుగోపాల స్వామికి వేద పండితులచే ప్రత్యేక పూజలు జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు నిర్వహించారు . పవన్ కళ్యాణ్ క్షేమం కోరి వేద పండితులు ఆశీర్వచనాలు పలికారు . అనంతరం చిన్నారులచే కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ జోదుగుల దేవస్థాన చైర్మన్ దిక్కులు వెంకట్రావు, దేవనూరి వీరబాబు, పుర ప్రముఖులు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం,అయ్యాప్ప, ధరణి, కేదార్నాథ్, జయశ్రీ, సుధా,రజిని, దుర్గ నీలిమ ఇంద్ర, తమ్మన అనురాధ, ఎండూరి వెంకటసుధ,

# సి ఎం పాయకరావుపేట పర్యటన దృశ్యాలు













# వై ఎస్ ఆర్ కు ఘన నివాళి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# జన్మదిన శుభాకాంక్షలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆధ్యాత్మిక వేత్త,ప్రముఖ వ్యాపారవేత్త ఊర రామాంజనేయులు జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి చిరు సత్కారం చేసిన శ్రీ లక్ష్మీ నృసింహ సోమయాజి వైశ్య సమాజం ప్రతినిధులు తుమ్మలపల్లి శ్రీనివాస్, జయవర పు ప్రసాద్, పొట్టూరి కిరణ్,యండూరి శ్రీనివాస్ .

# ఒడిమే వాణి కి నివాళులు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటు మిల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వడిమే చిన్నారి బాబు భార్య ఒడిమె వాణి ఇటీవల మరణించగా బుధవారం వాణి సంతాప సభ ములపర్రు గ్రామంలో జరిగింది. ఈ సంతాప సభ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఉప్పల రాము పాల్గొని దివంగత వడిమే వాణి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అలాగే మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ వడిమి చిన్నారి బాబుని ,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా వాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ప్రజల హృదయాల్లో వైయస్ చిరస్థాయిగా నిలిచారు ---బుర్రా



**కందుకూరు,కలంకౌంటర్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతి కందుకూరి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్ర వేశారని అన్నారు. పేదల కోసం రాజశేఖర్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, వైయస్ఆర్సీపీ నాయకులు తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, రావులకొల్లు బ్రహ్మానందం, ముప్పవరపు కిషోర్, షేక్ రహీం తదితర వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జనసేనాని జన్మదిన ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన మాజీ మంత్రి తనయుడు బాలినేని ప్రణీత్ రెడ్డి



**ఒంగోలు,కలంకౌంటర్ :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కలంకౌంటర్ దినపత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన జనసేన నాయకులు బాలినేని ప్రణీత్,చీకటి వంశీ దీప్,మేడా రమేష్,బ్రహ్మారెడ్డి,రావులపల్లి శ్రీకాంత్,మానేపల్లి బుచ్చయ్య గుప్తా తదితరులు.




## బందరు డీఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఆవుల శ్రీనివాసరావు .

–మచిలీపట్నం,కలంకౌంటర్ :

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com